విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగష్టు 2024

మాతృభూమికి కళారాధన నృత్యార్చన

విశాలాంధ్ర - నంద్యాల : కళారాధన నంద్యాల ఆధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మాతృ భూమికి కళార్చనలో భాగంగా శనివారం స్థానిక టౌన్ హాల్‌లో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాలలో శాస్త్రీయ, జానపద సోలో, బృంద నృత్యాల పోటీలు నిర్వహించారు. ఈ నృత్య పోటీలను కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కోశాధికారి మామిళ్ల నాగరాజు, సాహితీవేత్త రమణమూర్తి, ఉపాధ్యాయులు శేషఫణి పాల్గొన్నారు. ఈ పోటీలకు విజయవాడకు చెందిన శ్రీమన్నారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. వందమందిపైగా నంద్యాల, ఆదోని, కర్నూలు, అనంతపూర్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన బాలల శాస్త్రీయ నృత్యాలు ఆహుతులను విశేషంగా అలరించాయి. సాంప్రదాయ శాస్త్రీయ నృత్య దుస్తుల్లో కూచిపూడి, భరతనాట్యం రీతులలో చక్కటి హావభావాలతో ముద్రలతో నృత్యాలు ప్రదర్శించి విశేష ప్రతిభ కనబరిచారు.

చివరి ఆయకట్టు ఎకరాకు నీరందిస్తాం : మంత్రి బీసీ

- తిమ్మరాజు జలాశయం వద్ద జలహారతి
- జీఎన్ఎస్ఎస్ కాల్వ ద్వారా నీటి విడుదల

విశాలాంధ్ర - అవుకు: గాలేరు నగరి సుజల స్రవంతి వరద కాలువ ద్వారా అన్ని జలాశయాలను నింపి చివరి ఆయకట్టు ఎకరా వరకు నీటిని అందిస్తామని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, బీటెక్ రవి, టీడీపీ సీనియర్ నాయకులు ఐవీ పకీర రెడ్డి, చల్లా విజయభాస్కర్ రెడ్డి, కాటసాని చంద్రశేఖర్ రెడ్డి, కడప టీడీపీ నాయకులు భూపేష్ రెడ్డి, అవుకు జడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి, కడప జాయింట్ కలెక్టర్ అదితి సింగ్‌లతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తిమ్మరాజు జలాశయం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం చెర్లోపల్లి వద్ద ఉన్న హెడ్ రెగ్యులేటర్ గేట్ల ద్వారా జీఎన్ఎస్ఎస్ కాల్వకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టీడీపీ ప్రభుత్వం 2014 నుండి 2019 వరకు రాయలసీమలో సాగునీటి అవసరాల కోసం కోట్లాది రూపాయలను ఖర్చు చేసిందన్నారు. రాయలసీమ సస్యశ్యామలం కావాలంటే అది టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదన్నారు. అవుకు జలాశయంలో 3.5 టీఎంసీల నీటి నిలువ ఉండడంతో జీఎన్ ఎస్ఎస్ కాలువ ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామన్నారు. అవుకు జలాశయంలోని 12 వేల క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా ఉందన్నారు. జీఎస్ఎస్ఎస్ కాల్వ ద్వారా మైలవరం, గండికోట, చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టులను పూర్తిస్థాయి నీటి నిల్వతో నింపి చివరి ఆయకట్టు ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మోట్ల రామిరెడ్డి, వంగల పరమేశ్వర్ రెడ్డి, ఉగ్రసేనారెడ్డి, వెంకటరమణ నాయక్, దంతల రమణ, ఎస్సార్బీసీ సీఈ కబీర్ బాష, ఈఈలు సురేష్ బాబు, రాధాకృష్ణారెడ్డి, సురేష్, ఎస్ఈ వరప్రసాద్, డీలు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు: కార్మిక వర్గం కోసం నిరంతరం పోరాడే ఏఐటీయూసీ జాతీయ సమితి సమ్మేళనాలు సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ నందు జరుగుతున్నాయని, ఈ సమావేశానికి దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు వస్తారని, ఈ సమ్మేళనాలను జిల్లాలోని కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.రఘురామ్మూర్తి పిలుపు నిచ్చారు. శనివారం పటేల్ సెంటర్ నందు ఉన్న ఏఐటీయూసీ కార్యాలయం ముందు జాతీయ సమితి సమ్మేళనాల వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్, కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నా రన్నారు. బ్యాంకింగ్, బీమా, రైల్వే, టెలికాం అన్నింటిలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నా రన్నారు. దీంతో ధనిక, పేద అంతరాలు పెరిగిపోతాయని, అంగన్వాడి, మున్సిపల్ రంగాల్లో అనేక పోరాటాలు చేసి ప్రభుత్వ నిర్బంధాలను తలదన్నే రీతిలో సమ్మె చేయడం జరిగిందన్నారు. ఏఐటీయూసీ పట్టణ నాయకులు శంకర్ నాయుడు, షేక్షావలి, మాధవ్, చిన్న, ఖలీల్ పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలం గుండా సాగే తెలుగు గంగ ప్రధాన కాలువ 3 వేల క్యూ సెక్కుల నీరు ప్రవహి స్తోంది. బ్లాకుల వారిగా వంట కాలు వలకు నీరు వదలడంతో నీటి ప్రవాహం అధికమై పంట పొలాల్లోకి నీరు చేరింది. దీంతో మండలంలోని చింతల చెరువు సమీపంలో దాదాపు100 ఎకరా ల్లో పంటలు నీట మునిగాయి. చింతల చెరువుకు చెందిన విశ్వనాథరెడ్డి, హరి, రమణాచారి, పెద్దబాష, చిన్నపురెడ్డి తదతర రైతులకు చెందిన సుమారు 100 ఎకరాల వరి, మొక్క జొన్న, ఉల్లి తదితర పంటలు నీట మునిగి రైతన్నలు తీవ్రంగా నష్ట పోయారు. తెలుగు గంగ అధి కారులు స్పందించి నీటి ప్రవాహాన్ని తగ్గించాలని, నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై జగన్ నిర్ణయం హర్షణీయం

విశాలాంధ్ర - నంద్యాల: దశాబ్దాల కాలం నాటి నుండి ఉన్న వక్ఫ్ చట్టాన్ని భగ్నం చేసేందుకు బీజేపీ కూటమి ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశ పెట్టిం దని, దాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించడంతో బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ పంప డంలో జరిగిందని, ఇందు లో వైసీపీ భాగస్వామ్యం కావడం హర్షించదగ్గ విషయమని ముస్లిం ఫెడరేషన్ నాయ కులు మహబూబ్ బాష, సుహైల్ రానా, జుబేర్ పుణలు అన్నారు. కేవలం మత రాజకీయాలపై ఆధారపడి బీజేపీ ముస్లింలకు చేస్తున్న అన్యాయాన్ని టీడీపీ జనసేన వత్తాసు పలకడం సబబు కాదన్నారు. ఎంహెచ్ పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్లా ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ టీడీపీ, జనసేనా పార్టీలను నమ్మి ఓట్లు వేసినం దుకు వక్ఫ్ చట్టం సవరణ రూపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ముస్లిం సమా జానికి రిటన్ గిఫ్ట్ ఇచ్చి రుణం తీర్చుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టీడీపీ, జనసేనలో ఉన్న ముస్లిం నాయ కులు ఈ విషయాన్ని ఖండించాలన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును పార్లమెంట్‌లో అడ్డుకుని వ్యతిరేకించిన ఇండియా కూటమి ఎంపీలకు ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ వైసీపీ ఎంపీలకు ముస్లిం సంఘాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీలో వ్యతిరేకించి బిల్లు రద్దయ్యే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.

వినతులు పరిష్కరిస్తా : మంత్రి

విశాలాంధ్ర -బనగానపల్లె: వినతుల పరిష్కరిస్తానని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తోలినాకె, శనివారం నియోజవర్గంలోని ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కలిసి వినతులు సమ ర్పించారు. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వాటిని స్వీకరించి, పరిష్కరించారు.

డీఆర్వోగా శ్రీనివాసులు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని డి.వనిపెంట పారెస్ట్ సెక్షన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్‌గా పదోన్నతి లభించింది. కడప జిల్లా ముద్దనూరుకు డిఆర్ఓగా పదోన్నతిపై వెళ్ళారు. ఆలమూరు పారెస్ట్ సెక్షన్ అధికారి మక్తార్ బాషకు డి.వని పెంట పారెస్ట్ సెక్షన్ ఇన్‌చార్జ్‌గా నియమించారు.

వీఆర్ఏల నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - డోన్: మండలం వీఆర్ఏల నూతనంగా కమిటీ ఎఎన్నిక జరిగింది. కమిటి అధ్యక్షులుగా టి.రవికుమార్, ఉప అధ్యక్షులు శివ శంకర వరప్రసాద్, కార్యదర్శి మహేశ్వర నాయుడు, సహాయ కార్యదర్శి టి.రంగయ్య, కోశాధికారి సువా హరికృష్ణ, ప్రధాన సలహాదారులుగా మాజీ అధ్యక్షులు రామచంద్రుడులను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

వయనాడ్ సహాయార్థం విరాళాల సేకరణ

విశాలాంధ్ర - వెలుగోదు: వయనాడ్ వరద బాధితులను ఆదుకోవడానికి పట్టణంలో విరాళాల సేకరణ చేపట్టినట్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్ తెలిపారు. వయనాడ్ వరద బాధితులను ఆదుకోవడానికి చాలా మంది స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షనీయమన్నారు. నాయకులు మహమ్మద్ రఫీ, వీరన్న హమాలీ వర్కర్స్ పాల్గొన్నారు.

చౌడేశ్వరి అమ్మవారి దర్శించుకున్న కలెక్టర్ దంపతులు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండల పరిధిలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారిని జిల్లా కలెక్టర్ రాజకుమారి దంపతులు దర్శించుకున్నారు. ఆలయం చేరుకోగానే కలెక్టర్ దంపతులకి ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, ఆలయ మాజీ చైర్మన్ పీవీ కుమార్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

మట్కా, పేకాట నిర్వహించే వారిపై చర్యలు తప్పవు

విశాలాంధ్ర - ప్యాపిలి: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో మట్కా పేకాట నిర్వహించే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం గతంలో విధులు నిర్వహిస్తున్న సీఐ సుధాకర్ రెడ్డి నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో గుత్తి నుండి ప్యాపిలి మండలానికి నూతన సీఐగా వెంకట్రాంరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సర్కిల్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మట్కా పేకాట నిర్వహించే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

సీఐను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : పట్టణంలోని స్థానిక ర్కిల్ కార్యాలయంలో నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన హనుమంతు నాయక్ శనివారం కోవెలకుంట్ల మండల పరిధిలోని వెలగటూరు గ్రామ టీడీపీ నాయకుడు పి.ధనుంజయ యాదవ్, మనోహర్ యాదవ్ కార్యకర్తలతో కలిసి సర్కిల్ కార్యాలయంలోని సీఐను కలిసి అభినందనలు తెలిపారు. సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. ప్రజలు కక్షలు పెంచకుండా గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన అన్నారు.

పెళ్లి కుమారుడి వినూత్న నిర్ణయం..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ :మండలంలోని నందిపల్లె గ్రామానికి చెందిన తలారి మహేంద్ర తన వివాహం సందర్భంగా రక్త దాన శిబిరం నిర్వహించి ఆదర్శంగా నిలిచారు. రక్తదానంపై ప్రజల్ని చైతన్య వంతులు చేసేందుకు పెళ్లి మండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణంలో పెళ్లికి వచ్చిన 20 మంది బంధు మిత్రులతో రక్తదానం చేయించారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులకు అందజేశారు. వరుడు తలారి మహేంద్రను అభినందించారు.

కుందూ నదికి పోటెత్తిన వరద

విశాలాంధ్ర - ఉయ్యాలవాద: ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో శ్రీశైలం జలా శయానికి వరద నీరు భారీగా చేరింది. రిజర్వాయర్ నుండి అధికారులు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా కుందూ నదికి నీటిని విడుదల చేశారు. వరద నీటితో ఉయ్యాలవాడ మండలంలోని కుందూ నది తీరం వెంట ఉన్న 14 గ్రామాల్లో ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తూ ఉంది. కుందూకు మరింత వరద నీరు పెరిగే ఆస్కారం ఉండటం తో నది తీర గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే బోడెమ్మనూరు, సుద్దమల్ల, ఉయ్యాలవాడ, ఆర్.జంబుల దిన్నె, కాకరవాడ, ఒంటెద్దుపల్లి గ్రామాల వద్ద వ్యవసాయ పంపు చెట్లు నదిలో నీటమునగాయి. నది తీరం వెంట ఖరీఫ్ సీజన్లో సుమారు 500 హెక్టార్లలో సాగు చేసిన వరి పంటలో వరద నీరు ప్రవహిస్తూ ఉంది. ఆరుతడి పంటలు పత్తి, మొక్కజొన్న, తదితర పంటల్లో కూడా వరద నీరు చేరుతూ ఉంది. పంటలు దెబ్బతింటాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. నది తీరం వెంట ఉన్న గ్రామాల ప్రజలను నదిలో ఉధృతి తగ్గింతవరకు వెళ్ళవద్దని, దోబీలు బట్టలు శుభ్రం చేసుకునేందుకు వెళ్లరాదని వీఆర్వోలు అప్రమత్తం చేస్తున్నారు.

రెండు వరుసల రహదారులకు ప్రతిపాదనలు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : బనగానపల్లి నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల ఒక వరుస రహదారులను కొత్తగా రెండు వరుసల రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు ఆర్అండ్‌బీ డీఈ సునీల్ కుమార్ రెడ్డి శనివారం తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం నందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలతో రెండు వరుసల రహదారుల ఏర్పాటుకు ప్రతిపాదనలను అందించామని తెలిపారు. సింగిల్ రోడ్డుగా ఉన్న తిమ్మానాయునిపేట నుండి వయా చింతలాయిపల్లి మీదుగా అంకిరెడ్డిపల్లి వరకు 13.8 కి.మీ.లను రూ.29 కోట్లతో, సంజామల నుండి పేరుసోములకు 14.2కి.మీలను రూ.29 కోట్లు, పేరుసోముల నుండి వయా మీర్జాపురం మీదుగా పెట్నికోట వరకు 12.6 కి.మీ.లను రూ.30 కోట్లు, పలుకూరు నుండి వయా నందివర్గం మీదుగా ఎస్.కొత్తూరు వరకు 10 కి.మీ. రూ.22 కోట్లు, సంజామల నుండి గుంజలపాడు మీదుగా కోవెలకుంట్లకు 8.3 కి.మీ.లను రూ.25 కోట్లతో రెండు వరుసల రహదారుల నిర్మించేందుకు కొత్తగా ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

మండల తహసీల్దార్‌గా మల్లికార్జున్ రెడ్డి

విశాలాంధ్ర - అవుకు: మండల తహసీల్దార్ మల్లికార్జున్ రెడ్డిని నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కడప జిల్లాకు చెందిన భాస్కర్ అవుకు తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల అనంతరం భాస్కర్ సొంత జిల్లా అయిన కడప జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో డిప్యూటీ తహసీల్దార్‌గా ఉన్న పోతుల ప్రసాద్ బాబును ఇంచార్జ్ తహసీల్దార్‌గా అధికారులు నియమించారు. నంద్యాల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న మల్లికార్జున్ రెడ్డిని అవుకు ఫుల్ అడిషనల్ చార్జ్ తహసీల్దార్‌గా జిల్లా ఉన్నతాధికారులు నియమించడంతో త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

నూతన డీఎస్పీని కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : స్థానికంగా పని చేస్తున్న డీఎస్పీ బదిలీ కావడంతో డీఎస్పీ రామాంజి నాయక్ ఇక్కడకు వచ్చారు. శనివారం జనసేన పార్టీ తరుపున డీఎస్పీని సన్మనించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రచార కార్యకర్త శ్రీరాములు, అరుణ్, నాగరాజు, శ్యామ్, సుధాకర్, హుస్సేన్, హబీబుల్లా పాల్గొన్నారు.

విద్యార్థుల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మిడుతూరు: స్థానిక ఆదర్శ పాఠశాలలో శనివారం నంది కొట్కూరు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతన బోరును వేయించినట్లు టీడీపీ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో దాదాపుగా 700 మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ఆదర్శ పాఠశాల తనిఖీ వచ్చిన సమయంలో నీటి వసతి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, బోరు వసతి ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. విద్యార్థులకు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సలీం బాష తీసుకొచ్చారని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే బోరు వేయిస్తానని హామీ ఇచ్చారని, విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు బోర్ వేయించడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత టీడీపీ దేనన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏర్పడిన అనతికాలంలోనే స్పందించి ఆదర్శ పాఠశాల సమస్య పరిష్కరించామని అన్నారు. ఆదర్శ ప్రిన్సిపాల్ సలీం మాట్లాడుతూ సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన వెంటనే బోరు సమస్య పరిష్కరించినందుకు కాత రమేష్ రెడ్డి, ఎమ్మెల్యేకు ఆదర్శ పాఠశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం కాత రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది చిన్నపాటి సహాయమేనని, ప్రజల కోసం అనునిత్యము అందుబాటులో ఉండి, ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాతా రామచంద్ర రెడ్డి, కాతా రాజశేఖర్ రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మొలకసీమ నాగేశ్వర్ రెడ్డి, కురువ గోవిందు, డీలర్ లక్ష్మీనారాయణ, ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్ బాష, చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

మండల తహసీల్దార్‌గా బాల ఈశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల: మండల తహసీల్దార్‌గా బి.బాల ఈశ్వర్ రెడ్డిని నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల బదిలీలో భాగంగా అనంతపురం జిల్లా నుండి కొలిమిగుండ్ల తహసీల్దారుగా సునీత బాయి విధులు నిర్వహించగా, ఎన్నికల అనంతరం గత నెలలో ఆమెను సొంత జిల్లాకు బదిలీ అయింది. దీంతో డిప్యూటీ తహసిల్దార్‌గా ఉన్న నాగేశ్వర్ రెడ్డి ఇంచార్జి తాసిల్దారుగా కొనసాగారు. ప్రభుత్వం మండల నూతన తహసీల్దార్‌గా బాల ఈశ్వర్ రెడ్డిని నియమించింది. త్వరలోనే ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు.

ప్రభుత్వ పోరంబోకు స్థలం కబ్జా

- కోటి రూపాయల విలువ చేసే స్థలం కబ్జా..
- 10 సెంట్లల్లో షెడ్లు వేసిన కబ్జా రాయుళ్లు..

విశాలాంధ్ర - నంద్యాల: పట్టణంలో కబ్జా దారుల ఆగడాలు అధికమయ్యాయి. నంద్యాల జిల్లా కావడంతో స్థలాలకు రెక్కలు వచ్చాయి. ప్రభుత్వ స్థలమైనా, ప్రవేటు స్తలమైనా కబ్జా దారుల కన్ను పడితే ఆక్రమిస్తున్నారు. కబ్జాదారులు ఆర్థికంగా అంగబలం, రాజకీయ బలం ఉండడంతో ప్రజలతో పాటు, అధికారులు సైతం మౌనంగా ఉండడంతో కబ్జాదారుల ఆగడాలు మితిమీరి పోతున్నాయి. కబ్జాదారులు ఏకంగా ప్రభుత్వ పోరంబోకు స్థలంలో ధైర్యంగా షెడ్లు నిర్మించి అటువైపు ఉన్న రైతులు పొలాల్లోకి వెళ్లకుండా చేస్తు న్నారు. ప్రశ్నించిన రైతన్నలను రాజకీయ, అంగ బలం ఉన్న కబ్జాదారులు బెదిరింపులకు పాల్పడడంతో రైతులు పొలాలకు వెళ్ళే దారిలేక, కబ్జాదారులను ఎదిరించలేక సతమతమవుతున్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు న్యాయం చేస్తారేమో అని పిర్యాదు చేయడానికి సిద్ధమ య్యారు. పొలాలకు దారి లేకుండా షెడ్లు నిర్మిస్తే ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు. వివ రాల్లోకి వెళితే నంద్యాల చెరువు కట్ట సమీపంలో మహానందికి వెళ్ళే రహదారి ప్రక్కన ప్రభుత్వ పోరంబోకు స్థలం ఉంది. ఆ స్థలం వెనుక కొంత మంది రైతులకు పొలాలు ఉన్నాయి. గతంలో రైతులు ఈ పోరంబోకు స్థలాల నుంచి వారి పొలాలకు వెళ్ళి వంటలు పండించేవారు. ఇటీవల కొందరు కబ్జాదా రులకు ప్రభుత్వ పోరంబోకు స్థలంపై కన్ను పడింది. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సెంటు ధర దాదాపు రూ.10 లక్షలు ఉందని తెలుసుకున్నారు. 10 సెంట్లు కబ్జా చేసి ఏకంగా పునాదులు వేసి బెడ్ వేశారు. బెడ్‌పై షెడ్లు వేసేందుకు ఏర్పాటు చేసుకున్నారు. రైతన్నలు ప్రశ్నిస్తే స్థలం మీది కాదు కదా, మీ ఇష్టం వచ్చినవారికి చెప్పుక్కోండి అంటూ చెప్పడంతో టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యా.దు చేసినట్లు తెలిసింది. టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలకు చెప్పడంతో హుటా హుటిన షెడ్డు ఏర్పాటుకు వేసిన కడ్డీలను తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న కబ్జాదా రులు రైతన్నలకు ఫోన్లు చేసి ఇక్కడ షెడ్లు వేస్తాం, మమ్మల్ని ఆపేది ఎవరని హుకుం జారి చేసినట్టు సమాచారం. తమ పొలాల ముందు షెడ్లు వేస్తే పొలాలకు వెళ్ళే రహదారి మూసుకుపోతుందని, విలువైన ప్రభుత్వ పోరంబోకు స్థలం అన్యాక్రాంత మవు తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ ప్రాంతం లో లక్షలు విలువ చేసే పోరంబోకు స్థలాలు అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోక పోవడం విశేషం. ప్రభుత్వ పోరంబోకు స్థలం మున్సిపాలిటీకి వస్తుందా, ఇరిగేషన్ శాఖకు వస్తుందో అధికారులు తేల్చాల్సి ఉంది. రెండు శాఖల అధికారులు ఆ స్థలాన్ని పరిశీలించి కబ్జాకు గురికాకుండా చర్యలు చేపడ తారని ఆశిద్దాం. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ రైతులకు న్యాయం చేస్తారని ఆశిద్దాం.

మండలంలో కురిసిన భారీ వర్షం

విశాలాంధ్ర - రుద్రవరం : మండలంలో శనివారం తెల్లవారుజాము నుండి ఉదయం 10 గంటల వరకు మండలంలో భారీ వర్షం కురిసింది. దీంతో పలు గ్రామాలలోని పంట పొలాల్లో వరి నాట్లు నీటి మునకకుగురయ్యాయి. ఆర్అండ్‌బీ ప్రధాన రహదారుల వెంట వర్షపు నీరు పొంగిపొర్లుతుండడంతో వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కొండమాయపల్లె, అప్పనపల్లె, ఆర్.నాగులవరం, టి లింగందిన్నె, రుద్రవరం గ్రామాలతో పాటు పలు గ్రామాలలో శనివారం ఉదయం భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కారణంగా పంట పొలాల్లో వర్షపు నీరు పొంగిపొర్లి ప్రవహిస్తున్నంతో రైతులు సాగుచేసిన వరినాట్లు నీటిముంపు గురయ్యాయి. తిప్పారెడ్డిపల్లె సమీపంలోని ఆర్అండ్‌బీ ప్రధాన రహదారిపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారిపై అడ్డంగా ఉధృతంగా ప్రవహిస్తున్న నీటి ప్రవాహం మెల్లమెల్లగా తగ్గుముఖం పట్టగానే వాహనదారులు రాకపోకలు సాగించారు. గ్రామాల్లోని పలు కాలనీ ల్లో వర్షపు నీరు నిల్వ చేరడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఉపకాలవకు గండి.. పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని అప్పనపల్లి సమీపంలో ఉన్న తెలుగంగ 19వ బ్లాకు ఉపకాలవకు గండిపడింది. గండి పడి 10 రోజులు అవుతున్న ఇప్పటివరకు అధికారులు పూడ్చివేయక పోవడంతో రైతులకు సాగునీరు అందక ఆందోళన చెందుతున్నారు. గత 10, రోజుల క్రితం తెలుగు ప్రధాన కాలువకు అధికారులు సాగునీరు వదిలారు. ఆ సమయంలో నీరు ఉద్ధృతంగా కాలువలకు ప్రవహించడంతో అప్పనపల్లి సమీపంలో గండిపడింది. నీరు వృధాగా పంట పొలాలపై ప్రవహిస్తూ ఉండడంతో తెలుగంగ అధికారులు ప్రధాన కాలువ నుంచి ఉపకాలవకు నీరు వదిలే షెల్టర్ మూసి వేశారు. దీంతో 19వ బ్లాకు ఉపకాలవకు నీటి ప్రవాహం ఆగిపోయింది. తెలుగంగ అధికారులు గండి పూడ్చివేసి రైతులకు యధావిధిగా సాగునీరు అందించాల్సి ఉంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా పది రోజులు అవుతున్న గండి పూడ్చి వేయకుండా, ఉంచడంతో సాగు మీరు అందక చివరి ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. 19వ బ్లాకు ఉపకాలవ కింద అప్పనపల్లె, రుద్రవరం, కొండమాయవల్లె, మాచినేనిపల్లి, వెలగలపల్లి, బి.నాగిరెడ్డి పల్లె, చందలూరు, మందలూరు తదితర గ్రామాలకు చెందిన రైతులు వరి, మొక్కజొన్న, మినుము తదితర పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం రైతులు వరి పంట సాగు కోసము పొలాలను సిద్ధం చేస్తూ నారుమళ్లను తయారు చేసుకుంటున్నారు. సాగునీరు అందకపోవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. తెలుగంగ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే 19వ ఉపకాల్వకు పడిన గండిని పూడ్చివేసి రైతులకు సాగునీరు అందించాలని కోరుతున్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగస్టు 2024

బడా బాబుల...చేతుల్లోవక్ఫ్ బోర్డు భూములు

▸▸ కనీస నిర్వహణకు కూడా నోచుకోని మసీదులు
▸▸ ఇబ్బందులు పడుతున్న మైనార్టీలు..చోద్యం చూస్తున్న అధికారులు
▸▸ దశాబ్దాలుగా అన్యాక్రాంతానికి గురౌతున్న మసీదు భూములు
▸▸ 58 ఎకరాల వక్ఫ్ బోర్డు భూములు తప్పుడు రిజిస్టర్ చేసిన అధికారులు

విశాలాంధ్ర-కల్లూరు: మసీదు పరిరక్షణ కోసం గతంలో పాలకులు, పెద్దలు కేటాయించిన వక్ఫ్ భూములు నేడు అందుకు విరుద్ధంగా బడాబాబుల చేతుల్లోకి మారి కనీసం మసీదు నిర్వహణకు కూడా నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడనె ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ మేరకు మండల పరిధిలోని చిన్నటేకూరు గ్రామంలో దాదాపు వంద కుటుంబాలకు పైగా మైనార్టీ కుటుంబీకులు దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. మసీదు నిర్వహణ కోసం 43 గెజిట్ 2028, 24-10-1963 సంవత్సరంలో మసీదు బాగోగుల కోసం దాదాపు 58 ఎకరాల భూమిని చిన్నటేకూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఏర్పాటు చేశారు. అప్పటినుండి నేటి వరకు మసీదు నిర్వహణ కోసం భూముల ను సాగు చేసుకుని వాటి నుంచి వచ్చిన ఆదాయాలను మసీదు అభివృద్ధి కోసం నిరుపేద ముస్లింల సహకారాల కోసం భూముల నుండి వచ్చిన ఆదాయాలను ప్రతి ఏటా ఎప్పటికప్పుడు జమాలెక్కలు చూసుకుంటూ భూములను అన్యాక్రాంతం కాకుండా మసీదు అభివృద్ధికి పాటు పడాల్సి ఉందని నివేదికలో తెలుపుతున్నాయి. వాటికి విరుద్ధంగా గ్రామంలోని కొంతమంది వ్యక్తులు దశాబ్దాలుగా వక్ఫ్ బోర్డు భూములను వారి చేతుల్లో పెట్టుకొని వారి స్వలాభం కోసం బడా బాబులకు కట్టబెట్టి రోజురోజుకు మసీదు మాన్యాల భూములను కనుమరుగు చేస్తూ మసీదు నిర్వహణ గాలిపదిలేసారు. గ్రామంలోని మైనార్టీ సోదరులు వాపోతున్నారు.కనీసం మైనార్టీ సోదరులు మృతి చెందితే వారిని దహన సంస్కారాలు చేసుకునేందుకు కబరిస్తాన్ కూడా లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు.మాన్యం భూమి 58 ఎకరాలు మసీదు భూమి ఉన్నప్పటికీ సెంటు స్థలం కూడా ఉపయోగం లేకుండా పోయిందని కొంతమంది మైనార్టీ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబరిస్తాన్ కోసం దాతల సహకారంతో హంద్రీ నదికి పక్కనున్న రైతు ఆధీనంలో ఉన్న పోరంబోకు పొలము ను కొనుగోలు చేసుకుని దహన సంస్కారాలు చేసుకునే పరిస్థితి నెలకొందని మైనారిటీ పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబరిస్తాన్‌కు భూమి కేటాయించాలని ప్రజాప్రతినిధులను జిల్లా ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి విన్నవించిన ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నేటికీ మసీదుల నిర్వహణ కోసం చందాలు వేసుకొని నిర్వహించాల్సిన పరిస్థితులు దాపరిచాయంటున్నారు. మసీదు మాన్యం 58 ఎకరాలు ఉన్నప్పటికీ సెంటు స్థలం కూడా మసీదు అభివృద్ధికి గ్రామ ప్రజల అభివృద్ధికి ఉపయోగంలోకి లేకపోవడం దారుణంగా ఉందని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు.ప్రస్తుతం సర్వేనెంబర్ 349 లో విస్తీర్ణం 13 ఎకరాలు పైగా, 257 సర్వే నెంబరులో 65 సెంట్లు, 324 సర్వే నెంబరులో 416 సెంట్లు, 343 సర్వే నెంబరులో 7.93 సెంట్లు, 349 సర్వే నెంబరులో 15 ఎకరాలు, 355 సర్వే నెంబరులో 9.6సెంట్లు,255 సర్వే నెంబరులో 76 సెంట్లు, 256 సర్వే నెంబర్లలో 1.61సెంట్లు మొత్తం దాదాపు మొత్తం 58 ఎకరాలు నేడు బడా బాబుల చేతుల్లోకి వెళ్లి మసీదు నిర్వహణకు సెంటు భూమి లేకుండా పోయిన పరిస్థితులు చిన్నటేకూరులో చోటుచేసుకున్నాయి. ఈభూములను పరిరక్షించాల్సిన సంబంధిత అధికారులు తమకేమీ పట్టినట్లుగా వ్యవహరించడంతో గ్రామాల్లోని కొంతమంది బడా బాబులకు కట్టబెట్టి జేబులు నింపుకున్న పరిస్థితుల్లోగ్రామంలో చోటుచేసుకున్నాయి.2016 సంవత్సరం వరకు వక్ఫ్‌బోర్డు భూములు ఎలాంటి అన్యా క్రాంతం కాకుండా నిషేధిత జాబితా భూముల్లో అప్పటి పాలకులు చూపారు. అయితే వాటిని విస్మరించిన కొంతమంది సబ్ రిజిస్ట్రర్లు 2017లో కొంతమంది బడాబాబుల పేర్లపై వక్ఫ్ బోడు భూములను నిషేధిత జాబితాలో ఉన్న భారీగా చేతులు తడుపుకుని రిజిస్ట్రర్లు చేశారు. అనంతరం ఒక్కొక్క సర్వే నెంబర్ ఇతరులపై కల్లూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అప్పటి రిజిస్ట్రర్లు మామూళ్ల కలవాటు పడి నిషేధిత జాబితాలో ఉన్న భూములను క్రమక్రమంగా ఇతరుల పేరుపై సబ్ డివిజన్ నంబర్లు మారుస్తూ రిజిస్ట్రర్లు చేసి చేతులు దులుపుకున్నారు. రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లను చూయించి వారి పేర్లపై ఆన్లైన్లో నమోదు చేసుకుని స్వేచ్ఛగా వక్ఫ్‌బోర్డు భూములను అనుభవిస్తున్నారని ఆరోపణలు గ్రామంలో నెలకొన్నాయి. 2016 - 24 వరకు చిన్నటేకూరు మసీదు వక్ఫ్‌భూములు గెజిట్ రికార్డు లోనేటికీ నిషేధిత భూముల్లో ఎలాంటి క్రయవిక్రయాలు జరగకుండా ఉండాలని భూముల వివరాలు తెలుపుతున్నాయి. అన్యాక్రాంతానికి గురైన మసీదు భూములు పరిరక్షించి మసీదు నిర్వహణకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామంలోని మైనార్టీలు గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు.బడాబాబు చేతుల్లో ఉన్న మసీదు భూములను తప్పుడుగా రిజిస్టర్ చేసుకున్న మసీదు భూములను డాక్యుమెంట్లను రద్దుచేసి యధావిధిగా మసీదు అభివృద్ధికి పాటుపడేలాగా చూడాల్సిన అవసరం ఉందని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

ఈ విషయంపై వివరణ కోసగా జిల్లా మైనార్టీ అధికారి డా.సునీల్ కన్నాను మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న వక్ఫ్‌బోర్డు భూములు ఎవరైనా ఆక్రమించిన అన్యాక్రాంతం గురైన క్రయవిక్రయాలు జరిగిన బాధ్యులైన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. మసీదు భూముల పరిరక్షణ కోసం జిల్లా మైనార్టీ శాఖ నిత్యం పాటు పడుతుంద న్నారు. వక్ఫ్‌భూములు నిషేధిత జాబితాలో ఉన్న వాటిని రిజిస్టర్ చేసినందుకు రిజిస్టర్ డాక్యుమెంట్లను రద్దు పరచి బాధ్యులైన అధికారులపై ఇటీవలనే చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. చట్టం అందరికీ వర్తిస్తుందని నిషేధిత భూములు ఎవరు కొనుగోలు చేయకూడదని ఆక్రమించు కోకూడదన్నారు.

సుబ్బలక్ష్మమ్మ మృతికి సంతాపం

విశాలాంధ్ర-కర్నూలు: సీపీఐ నగరకార్యవర్గ సభ్యులు వెంకటేష్ తల్లి సుబ్బలక్ష్మమ్మ (68) అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర కార్యవర్గ సభ్యులు వెంకటేష్ ఇంటికి వెళ్ళి సుబ్బమ్మ మృతదేహాన్ని సందర్శించి ఆమె భౌతిక యానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈయన వెంట నగరకార్యవర్గ సభ్యులు నాగరాజు, బిసన్న, ప్రజా సంఘాల నాయకులు చంద్రశేఖర్, రామ్ నాయక్, శ్రీనివాసులు, రామాంజి, సురేంద్ర, మల్లికార్జునలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు. సుబ్బలక్ష్మమ్మ భర్త వెంకటస్వామి నంద్యాల చెక్‌పోస్ట్‌లోని హమాలి యూనియన్ నాయకుడిగా కొన్నేళ్ల పాటు సేవలందించారు. సుబ్బలక్ష్మమ్మ మృతికి సంతాపం తెలియచేస్తూ కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేశారు.

డి.ఎస్.రామచంద్రద రావు మృతికి సంతాపం-బిగిడ్డయ్య

విశాలాంధ్ర-కర్నూలు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి సీపీఐ కార్యాలయం ముగ్దంభవన్‌కు సుదీర్ఘకాలం కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేసిన డి.ఎస్.రామచంద్రరావు శనివారం అనారోగ్యంతో మృతి చెందడం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరనిలోటని సీపీఐ కర్నూలు జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రామచంద్రరావు సుదీర్ఘకాలం పాటు ముగ్ధం భవన్ కార్యదర్శిగా, కోశాధికారిగా పనిచేశారని అనేకమంది కమ్యూనిస్టు మహా నాయకులతో కలిసి పనిచేశారని అంకితభావంతో, నీతి,నిజాయితీ,తో కమ్యూనిస్టు విలువలతో నిబద్ధతతో జీవిత చరమాంకం వరకు కొనసాగారని ఆయన మృతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరనిలోటని ఆయన చేసిన సేవలను సీపీఐ జిల్లా సమితి తరుపున సంతాపం తెలియచేస్తున్నట్లు బి. గిడ్డయ్య తెలిపారు.

రైతుసంఘం నాయకుడు జగన్నాధం సంతాపం

ఉమ్మడి రాష్ట్ర కమూనిస్టు పార్టీ ఆఫీసు కార్యదర్శి రామచంద్రరావు మృతికి ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధం ఒక ప్రకటనతో తన సంతాప సానుభూతి వ్యక్తం చేశారు. ఆఫీసు కార్యదర్శి రామచంద్రరావు చేసిన సేవలు కొనియాడారు.

పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి-సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

విశాలాంధ్ర-ఆస్పరి : జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రభుత్వం తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ మండల సమితి సమావేశాన్ని పట్టణ కార్యదర్శి కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే అన్ని రంగాలు తిరోగమన దిశగా పయనిస్తున్నాయని, ప్రభుత్వ రంగసంస్థలను ప్రైవేటుపరం చేయడమే బిజెపి అజెండాగా పెట్టుకుందని విమర్శించారు. గత ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి రాకముందు దేశంలోనే యువతకు 2 కోట్ల ఉద్యోగాలు, రైతులకు ఆదాయం రెక్కింపు, విదేశాల్లో దాగివున్న నల్లధనం వెలికితీత, కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. ఏపీకి ప్రత్యేక హెూదా, వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెడుతుందని ఆరోపించారు. మహిళలకు ఏడాదికి రూ.18 వేలు, అమ్మకు వందనం పేరుతో రూ.15 వేలు మహిళలకు ఉచితబస్సు ప్రయాణం రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇస్తామన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. టీడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో స్కీం వర్కర్స్ అయినా అంగనవాడి, ఆశ, మధ్యాహ్న భోజన కార్మికులను తొలగించి తమ వాళ్ళని పెట్టుకుంటామని వేధింపులకు పాల్పడుతూ దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలూరు నియోజకవర్గం కరువు కాటకాలకు నిలయంగా మారిందని, ఈ ప్రాంతం సస్యశ్యామలానికై తక్షణమే వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని ఆస్పరి మండలానికి వేదవతి ప్రాజెక్టును వర్తింపజేయాలని కోరారు. సీపీఐ శ్రేణులు గ్రామాల్లో పర్యటించి ప్రజల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కారానికి పోరాడాలని, ప్రజా పోరాటాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షి, రాజశేఖర్, సీనియర్ నాయకులు ఆంజనేయ, బ్రహ్మయ్య, ఉరుకుందప్ప, రంగన్న, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఈశ్వర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్, హమాలి సంఘం హనుమంతు, చంద్ర, వివిధ గ్రామాల శాఖ కార్యదర్శిలు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మను సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా బీసీ సంక్షేమ శాకాధికారిణి వెంకట లక్ష్మమ్మని పభుత్వం తక్షణమే పదవి నుండి తొలగించాలని నవ్యాంధ్ర విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అయ్యస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి శరత్ కుమార్‌లు డిమాండ్ చేశారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా జిల్లాలో ఉన్నటువంటి బీసీ హాస్టల్స్‌ను సందర్శించకుండా, కొంతమంది వార్డెన్లను బినామీలుగా పెట్టుకొని వారి నుండి ప్రతినెల ఒక్కో విద్యార్థి నుండి రూ.30 లు వసూలు చేస్తూ కోట్లాది రూపాయలు అక్రమ ధనార్జనే ధ్యేయంగా సంపాదిస్తూ,, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారన్నారు. జిల్లావ్యాప్తంగా 8 వేల మంది విద్యార్థులు హాస్టల్లో ఉండే చదువులు కొనసాగిస్తున్నారని వారు తెలిపారు.వార్డెన్ల బదిలీల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేశారని వారన్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ అవినీతిపై బీసీ సంక్షేమ శాఖ మంత్రికి ప్రిన్సిపల్ సెక్రెటరీకి, డైరెక్టర్ బీసీ వెల్ఫేర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈసమావేశంలో నాయకులు శివ,ఉదయ్, హర్షవర్ధన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు'

కొళాయి కనెక్షన్లపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: ప్రతిఇంటికీ రక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా,ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికీ కుళాయిల సర్వే చేపడుతున్నట్టు నగరపాలక కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్అన్నారు. శనివారం పురపాలక శాఖ సంచాలకులు హరినారాయణ మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. స్థానిక ఎస్బిఐ కాలనీ లోని కౌన్సిల్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమీక్షలో కమిషనర్, రెవెన్యూ, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, అడ్మిన్, ఎమెనెటీస్ సెక్రటరీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, అందులో భాగంగా తొలుత ఇంటింటి సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఇందుకు కోసం 12వ తేదీ యాప్ ప్రారంభం అవుతుందని, నాటి నుండి అడ్మిన్, ఎమెనిటీస్ సెక్రటరీ క్షేత్రస్థాయిలో స్వయంగా పర్యటించి,సర్వేచేసి యాప్‌లో నమోదు చేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో డిఈఈ రవిప్రకాష్ నాయుడు, ఆర్ఓ జునైద్, ఇశ్రాయెల్ ఏఈ జనార్ధన్, ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లాలో భారీగా ఎంపీడీవోల బదిలీ

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు: ఉమ్మడి కర్నూలు జిల్లాలో 40 మంది ఎంపీడీవోలను బదిలీ చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని జడ్పీ సీఈవో నాసర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల్లో సందర్భంగా గతంలో ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఎన్నికల సందర్భంగా వైఎస్ఆర్ కడప, అనంతపురం జిల్లాలకు కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోలను బదిలీ చేశారు. ఆయా జిల్లాలో పనిచేస్తున్న ఎంపీడీవోలను కర్నూలు జిల్లాలో నియమించింది. ప్రస్తుతం వారి స్థానాలకు మళ్లీ బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీ ప్రక్రియను వెంటనే పూర్తి చేసి సంబంధిత ఎంపీడీఓలను రిలీవ్ చేసి అడ్మిట్ చేసి 4వ తేదీలోగా వారి గత వర్కింగ్ స్టేషన్లకు వెంటనే స్థల పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు కర్నూలు జడ్పీ సీఈవో నాసర్ రెడ్డి 40 మంది ఎంపీడీవోలకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

శ్రీరాఘవేంద్రుడి సన్నిధిలో అఘోరాలు

విశాలాంధ్ర-మంత్రాలయం: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీరాఘ వేంద్రస్వామి సన్నిధికి శనివారం అఘోరాలు వచ్చారు. వీరు మొదటగా మాంచాలమ్మను దర్శించుకుని తదనంతరం శ్రీరాఘవేంద్ర స్వామి మూల బృందావ నం దర్శించుకున్నారు. వీరికి శ్రీ మఠం ప్రస్తుత పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర స్వామీజీ వీరికి శేషవస్త్ర ఫల పుష్ప మంత్రాక్షాలు ఇచ్చారు.

ఉపాధి హామీ నిధులతో రోడ్లు వేయాలి-సర్పంచ్ లెనిన్‌బాబు

విశాలాంధ్ర-కర్నూలు: గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సీసీరోడ్లు, మెటల్ రోడ్లు వేయాలని కృషగిరి మండలం కటారికొండ సర్పంచు నక్కి లెనిన్ బాబు శనివారం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రసేఖర్‌కు గుంటూరులో కలసి వినతిపత్రం అందజేశారు. రాయలసీమ వాసుల నిత్యం వలసలు పోతూ కరువుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పనులు కల్పించడంతో వారికి ఉపాధి కల్పించినట్లు అవుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓ గ్రామం నుండి మరో గ్రామానికి వెళ్లేందుకు సరైన రోడ్డు వసతి లేదన్నారు. గ్రామాల్లో, రోడ్లు, కాలువలు, కమ్యూనిటి హాళ్లు నిర్మాణాల ఏర్పాటుతో పాటు జిల్లా అభివృద్ధికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఆర్టీసీ సమస్యలు ప్రభుత్వమే పరిష్కరిస్తుంది-మంత్రి టీజీ.భరత్

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : రాష్ట్రప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచలవారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ.భరత్ పేర్కొన్నారు.శనివారం స్థానిక కర్నూలు-1డిపోగ్యారేజీలో4 కొత్త బస్సులను పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితతో కలిసి మంత్రి టీజీ.భరత్ జెండా ఊపి ప్రారంభించి,బస్సు నడిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ఆర్టీసీలోని సమస్యలను అంచల వారిగా ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తుందన్నారు.జిల్లాలో ఎమ్మిగనూరు నుండి కర్నూలు,ఎమ్మిగనూరు-హైదరాబాద్, ఆదోని-కర్నూలు, కర్నూలు-శ్రీశైలంకు 4 బస్సులను, జూలైలో 6 బస్సులను మొత్తం 10 బస్సులను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.జిల్లాలో ప్రజల సౌకర్యార్థం రద్దీగా ప్రయాణించే రోడ్లలో ప్రణాళిక బద్ధంగా కొత్త బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడాకల్పిస్తామని మంత్రి అన్నారు. రద్దీని దృష్టిలో పెట్టుకొని ముందుగా అన్ని రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతున్నట్లు చెప్పారు. కర్నూలు బస్టాండ్‌లో ప్రజలసౌకర్యాలు మంరిత అభివృద్ధి పరిచేలా చర్యలు చేపడతామన్నారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ ప్రభుత్వం కర్నూలు జిల్లాలోని ఆర్టీసీని ప్రణాళిక బద్ధంగా అంచలవారిగా అభివృద్ధి చేస్తుందన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం గత నెలలో 6 బస్సులను ఇప్పుడు 4బస్సులను మొత్తం పది బస్సులను ప్రారం భించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి మంచి రోజులు వచ్చాయని ఇకనుంచి ఆర్టీసీని ప్రభుత్వం అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు,కర్నూలు-1 డిపో మేనేజర్ సుధారాణి, కర్నూలు-2 డిపో మేనేజర్ సర్దార్ హుస్సేన్, సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాకమిటీ ఛైర్మన్లను సన్మానించిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పత్తికొండ: ఈనెల 8న జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో సీపీఐ నుండి ఎంపికైన విద్యా కమిటీ ఛైర్మన్లు పట్టణంలోని మర్రో పేట పాఠశాల ఛైర్మన్ నెట్టికంటయ్య, ఉర్దూ పాఠశాల ఛైర్మన్ ఖాన్, తుగ్గలి మండలం బొందిమడుగుల ఎంపీపీ స్కూల్‌ఛైర్మన్ షేక్షావలి, ఎంపీపీసెంట్రల్ స్కూల్ వైస్ ఛైర్మన్ నల్లమల రామాంజనేయులు ను శనివారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమలింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.నబి రసూల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత, పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మాజీ మండల కార్యదర్శి కారన్న, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వెంకట రాముడు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకట రామిరెడ్డి, కొత్తపల్లి శాఖ కార్యదర్శి గిడ్డయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు అధికారుల నిర్లక్ష్యం... రైతు మల్లయ్య మృతి

విశాలాంధ్ర-ఆస్పరి : కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ పర్గం ఆస్పరి మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామానికి చెందిన ఉవ సర్పంచు రైతు గొల్ల మల్లయ్య(50) పొలంలో గుంటక పనులు చేసుకుంటుండగా లెవెన్ కె.వి విద్యుత్తు స్తంభానికి సపోర్ట్‌గా ఉన్న కే వైరును పట్టుకున్నాడు. ఆ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో మల్లయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య తనకున్న రెండెకరాల పొలంలో పత్తిపంటను సాగు చేశాడు. ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్ళాడు. పొలంలో గుంటుక పనులు చేపడుతున్న క్రమంలో అక్కడే లెవెన్ కె.వి విద్యుత్తు స్తంభానికి సపోర్ట్‌గా ఉన్న కే వైరును పట్టుకున్నాడు. ఆ తీగకు విద్యుత్ సరఫరా కావడంతో మల్లయ్య అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థంభానికి సపోర్ట్‌గా ఉండే వైరుకు పూసలు ఏర్పాటు చేసి కరెంట్ ప్రమాదం రాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. కానీ విద్యుత్ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతు మల్లయ్య విద్యుదాఘాతం ప్రాణాలు కోల్పోయినట్లు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం పై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ట్రాన్స్‌కో అధికారులు వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మృతుడు మల్లయ్య కు భార్య జయమ్మ కొడుకు, కుమారుడు ఉన్నారు. రైతు మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘాల నాయకులు అధికారులను కోరారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మన్న తెలిపారు.

ఎమ్మెల్యే విరుపాక్షి పరామర్శ

బిల్లేకల్లులో విద్యుదాఘాతంతో ఉపసర్పంచు మల్లయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే విరుపాక్షి మల్లయ్య పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జరిగిన ఘటన గురించి అడిగి తెలుసుకుని వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలో మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరంగా ఉందన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. వైసీపీ మండల కన్వీనర్ పెద్దయ్య, సీనియర్ నాయకులు హనుమంతు రెడ్డి, గిత్త నల్లన్న, నాగరాజు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కర్నూలు క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలి

విశాలాంధ్ర-కర్నూలు సిటీ: కర్నూలు క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డా. శంకర్ శర్మ కోరారు.శనివారం స్థానిక చిన్మయ విద్యా మిషన్ లో జరిగిన కార్యక్రమంలో కేరళ, విశాఖపట్నంలో జరిగిన కరాటే సెమినార్‌లో పాల్గొన్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, మెడల్స్‌ను డా. శంకర్ శర్మ అందజేశారు. ఏషియా పసిఫిక్ సెమినార్లో జడ్జిగా పాల్గొన్న జగదీష్‌కు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డా.శంకర్ శర్మ మాట్లాడుతూ కరాటే లాంటి మార్షల్‌ఆర్ట్స్‌లో శిక్షణ పొందడంతో సుదీర్ఘంగా శ్వాస తీసుకోవడం,ఆరోగ్యపరంగా మంచి ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. చిన్నచిన్న కారణాలకే ఆత్మహత్యలు వంటి విపరీత నిర్ణయాలు తీసుకుంటారని, క్రీడల్లో పాల్గొనడం వల్ల గెలుపు ఓటమిని సమానంగా స్వీకరించే అలవాటుపడి వాటికి దూరంగాఉంటారన్నారు.ఇటీవల కాలంలో స్మార్ట్‌ఫోన్ వినియోగం అధికమైందని దీనివల్ల ఆరోగ్యపరమైన సమస్యలు వస్తున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో క్రీడలు ఒక భాగం కావాలని ఆయన వివరించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్లు ఆరిఫ్, జగదీష్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత మంచి నీటిని సరఫరా చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: సురక్షిత మంచినీటిని సరఫరా చేయాలని ఆర్డీవో రామలక్ష్మి అధికారులకు సూచించారు.శనివారం ఆర్డీవోకార్యాలయంలోడివిజన్‌లోని 9 మండ లాలకు చెందిన తహసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ తహసిల్దార్లు ఎంపీడీవోలతో కలిసి పని చేయాలని, నీటి ద్వారా వచ్చే వ్యాధులు, మంచినీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ జరిగేలా చూడాలన్నారు.వీఆర్వోలు, వీఆర్ఏలు, మహిళా పోలీసులు గ్రామాల్లో బాల్యవివాహాలు అరికట్టే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మండలంలోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాలు మహిళా పోలీసులు ప్రతి గురువారం తనిఖీలు చేపట్టి తహసిల్దార్లకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.తహసిల్దార్లు రికార్డుగది భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, వాచ్ మెన్ లు ఉండేలా చూసుకోవాలన్నారు. రేషన్ బియ్యం వంద శాతం సరఫరా చేయాలని సూచించారు.

ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి

విశాలాంధ్ర-ఆలూరు: స్థానిక అభయాంజనేయస్వామి ఆయంలో శనివారం శ్రీక్రోధి నామ సంవత్సరం శ్రావణమాస మొదటి శనివారం పురస్కరించుకొని ఉదయం 8 నుండి పంచామృతం పూజ,ఆకులపూజ కార్యక్రమాలు చేపట్టారు.భక్తుల సౌకర్యార్థం అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. రాత్రి 8 గంటలకు భజన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

12న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : ఈనెల 12న సోమవారం కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

టీడీపీ కార్యాలయంలో కె.ఇ.రుద్రఫణి గౌడ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో-కర్నూలు : మాజీ మంత్రి కె.ఇ.ప్రభాకర్ కుమారుడు కె.ఇ.రుద్రఫణిగౌడ్ జన్మదినం సందర్భగా శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై.నాగేశ్వరరావు యాదవ్ సమక్షంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేశారు.

ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి కె.ఇ.రుద్రఫణి గౌడ్‌ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ కె.ఇ.రుద్ర ఫణిగౌడ్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని, తాను తలపెట్టిన అన్ని పనుల్లో విజయం లభించాలని, అధ్యాత్మికంగా, వ్యక్తిగతంగా ఉన్నత శిఖరాలను అధిరోహించే శక్తిని ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో యుతులు కె.వి.సుబ్బారెడ్డి, పోతురాజు రవి కుమార్, జె.తిరుపాల్ బాబు, కాసాన మహేష్ గౌడ్, షేక్ ముంతాజ్, ధరూర్ జేమ్స్, గట్టు తిలక్, ఎం.వి.ఎన్.రాజు యాదవ్, బజారన్న మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 11, ఆగస్టు 2024

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం...

విశాలాంధ్ర - నంద్యాల : ఆర్టీసి బస్సు ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిలు కోరారు. నంద్యాల ఆర్టీసీ బస్టాండ్‌లో నూతన బస్సును రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఆర్టీసీ అధికారులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలకు నూతనంగా ఏర్పాటు చేసిన బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని, నంద్యాల జనాభా పెరగడం అదేవిధంగా తెలుగుదేశం ప్రభుత్వం రావడంతో కొంతమంది ప్రజలు వారి గ్రామాలకు బస్సులు కావాలని, విద్యార్థిని, విద్యార్థులు తమ ఊర్లకి బస్సులు కావాలని అడగడంతో ప్రభుత్వం నూతన బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, వీలైనంత వరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని కోరారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిస్తున్నారని, ఇచ్చిన హామీని టీడీపీ ప్రభుత్వం అమలు చేయబోతోందన్నారు. నంద్యాలకు నూతన ఆర్టీసీ బస్సులను కేటాయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డీపీడీవో రజియా సుల్తాన, అసిస్టెంట్ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు, ఏఈ విజయకుమార్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్, ఆర్టీసీ అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లెపల్లెకు "బెల్ట్-నాటు" ఘాటు..!

•సరిహద్దు గ్రామాల్లో ఏరులైపారుతున్న కర్ణాటక అక్రమ మద్యం.. నాటుసారా.. • అధికారులు, నాయకుల అండదండలతో గ్రామాల్లో పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు.. • మామూళ్ళ మత్తులో జోగుతున్న పత్తికొండ అబ్కారిశాఖ అధికారులు.. • చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నాతాధికారులు..

విశాలాంధ్ర-దేవనకొండ : రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో నాటుసారా, బెల్ట్ షాపులు లేకుండా చేసేందుకు పక్కధ్బంది చర్యలు చేపడుతుంటే.. కొందరు అధికారులు ఈ మహెూత్తర కార్య క్రమానికి తూట్లు పొడుస్తున్నారు. పథక నిర్మాణం బాగానే ఉన్న అధికారుల నిర్వ హణ దారి తప్పుతోంది. కర్నూలు జిల్లా కేంద్రం నుంచి కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండగా నిత్యం కరువు కాట కాలతో అల్లాడుతున్న ప్రాంతమది. అలాంటి నియోజకవర్గంలో ఉన్న వివిధ మండలాల్లో తాగునీటికి మంచి నీళ్లు దొరకవు కానీ, ఈ నియోజకవర్గం ప్రాంతంలోని దేవనకొండ మండల కేంద్రంలో పాటు అయా గ్రామాల్లో నాటు సారా, బెల్ట్ షాపుల ద్వారా కర్ణాకట మద్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం కొన సాగుతోంది. గ్రామాల్లో నాటుసారాను, బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రిస్తు మద్యపానం నిషేధం చేస్తామని అధికారం లో ఉన్న ముఖ్యమంత్రి, ప్రభుత్వం పెద్దలు పదేపదే చెప్తున్నా.. నిరోధించడంలో అధి కారులకు చిత్తశుద్ధి కొరవడుతోంది. నాటు సారా, బెల్ట్ షాపు యజమానులు ఇచ్చే అమ్యామ్యాలు అధికారులకు అందుతుండ టంతో యజ మానులు అధికారుల అండదండలతో గుట్టు చప్పుడు కాకుండా వ్యాపారం గుట్టుగా కొన్సాగుతోంది. పూర్తి వివరాల్లోకి వెళితే జిల్లాలోని వెనుకబడిన ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ప్రజలకు తాగడానికి మంచి నీళ్లు దొరకకున్నా బెల్ట్ షాపుల ద్వారా అక్రమ మద్యం, నాటుసారా పుష్కలంగా దొరుకు తోంది. దేవనకొండ మండల కేంద్రంలోనే దాదాపు 5 నాటుసారా, బెల్ట్ షాపు అంగల్లు ఉండటం చుస్తే అబ్కారి శాఖ అధికారుల పని తీరుకు అద్దం పదుతోంది. దేవనకొండ, నెలతలమర్రి, భైరవ కుంట, కరివేముల, జిల్లాబుడకల బంటు పల్లి, పల్లెదొడ్డి బుర్రకుంట, పి.కోటకొండ తేర్నెకల్, కప్పట్రాళ్ల, కె.వెంకటాపురం, నల్ల చెలిమల, గుండ్లకొండ, గుడిమిరాళ్ల, గుమ్మ రాళ్ల, ఇవే కాకా మరిన్ని తదితర గ్రామాల్లో నాటుసారా, బెల్ట్ షాపుల ద్వారా అమ్మకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో సర్వత్రా విమర్శ లకు దారి తీస్తోంది. ఈ కేంద్రా లకు నాటు సారా సమీప మండల కేంద్రా ల్లోని ప్రాంతాలు అయినా తాండల నుంచి సరఫరా కాగా, అక్రమ కర్ణాటక మద్యం సరిహద్దు నియోజకవర్గల నుంచి సరఫరా అవుతూ ఏరులై పారుతోంది. ఇందుకు పార్టీ నాయకులు స్థానిక పోలీస్ అధికారులు సహకరిస్తు న్నట్లు మండల కేంద్రంలో పుకార్లు చేస్తు న్నాయి. అబ్కారీ శాఖ అధికారుల నిర్ల క్ష్యం కార ణంగా ప్రభుత్వ ఆదా యనికి భారీగా గండి కొడుతున్నారు. ఇప్ప టికైనా జిల్లా ఉన్నతా ధికారులు దేవనకొండ మం డల కేంద్రంతో పాటు ఆయా గ్రామా లపై ప్రత్యేక దృష్టి సారించి.. నాటుసారా, బెల్ట్ షాపులను పూర్తిగా నియంత్రించాల్సిన అవ సరం ఎంతైనా ఉని కోరుతున్నారు.

ఫ్రెండ్స్ గ్రూప్ ప్రతినిధికి సన్మానం

విశాలాంధ - నంద్యాల: ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ మూడో వార్షికోత్సవం సందర్భంగా నంద్యాల లోని వివేకానంద ఆడిటోరియం, రామ క్రిష్ణ డిగ్రీ కాలేజ్ నందు స్వచ్ఛంద సంస్థల ఆత్మీయ సమావేశం నందు ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలికి ఉత్తమ ప్రతినిధి ప్రశంసాపత్రం, మెమెంటోతో ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు స్వాతి, అతిధులు సన్మానించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలి మాట్లాడుతూ భాదితులకు ఏ సమయమైన రక్తం కావాలని ఫోన్ చేస్తే వెంటనే స్పందించి సమయానికి రక్తాన్ని అందించే మంచి ఆదర్శం గల ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ సంస్థకు ఈ అవార్డు రావడం ద్వారా తన స్థాయికి కారకులైన, తనకు సహకరిస్తున్న తన మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. యువత బాధ్యతగా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తే దేశంలో రక్త కొరత ఉండదని, తాను ఇప్పటికే 24 సార్లు రక్తదానం చేశానని తెలిపారు.

లారీ ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలు..

విశాలాంధ్ర- ప్యాపిలి : మండల పరిధిలోని ఏనుగు మరి గ్రామ సమీపంలో లారీ డ్రైవర్ మరొక లారీని ఓవర్ టేక్ చేస్తుండగా లారీ అదుపు తప్పి లారీని ఢీకొనడంతో అక్కడికక్కడే శంకర్ (34) అక్కడక్కడ మృతి చెందగా, సురేష్ కు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాలైనా సురేషను కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడు శంకర్ అనంతపురం జిల్లా కదిరి వాసుడు అయితే మదనపల్లి నుండి టమోటా లోడుతో నాగపూర్‌కు బయలు దేరారు. ప్యాపిలి మండలం ఏనుగుమర్రి గ్రామ సమీపంలోకి రాగానే లారీ అదుపుతప్పి లారీ ఢీకొనడంతో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు శంకరకు, భార్య, అనిత,ఒక అమ్మాయి, ఒక కుమారుడు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పేదవారి ఆకలి తీర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పేదవారి ఆకలి తీర్చడమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం ఆమె తాలూకా టీడీపీ నాయకులు, భర్త భార్గవరామ్‌తో కలిసి అన్నా క్యాంటీన్ ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని వసతులు ఉన్నాయా, లేదా అని ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 15 నుండి ఆళ్లగడ్డ పట్టణంలో అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తున్నామని, అన్నా క్యాంటీన్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. గత టీడీపీ హయాంలో ప్రతి పేదవాడికి రూ.5లతో ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్‌ను వైసీపీ ప్రభుత్వం కారణం లేకుండా తీసేశారన్నారు. ఎన్నికల హామీలో అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్‌ను పునరుద్ధరిస్తామని, తమ అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారనిచ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల ముందు తాను ఇచ్చిన మాట ప్రకారం ఆళ్లగడ్డకు రెండు అన్నా క్యాంటీన్లను తీసుకొని వస్తానని, ప్రస్తుతం ఈ నెల 15న అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తామని త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారాయణ సహకారంతో రెండో విడతలో మరో అన్న క్యాంటీన్‌ను ప్రారంభిస్తామన్నారు. తమ అధినేత చంద్రబాబు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఎంతోమంది బాధిత కుటుంబాలకు అండగా ఉండి ఆదుకున్నారన్నారు. వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలిచారన్నారు. శవరాజకీయాలు మానుకోవాలని ఆమె మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు హితవు పలికారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రనాథ్ రెడ్డి, సచివాలయ శానిటరీ అధికారి బాలస్వామి, కౌన్సిలర్ హుస్సేన్ బాష, టీడీపీ నాయకులు చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, సోముల శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర-కోడుమూరు : ముస్లిం వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని, ముస్లిం మైనారిటీలు తమ హక్కుల సాధనకై సమిష్టిగా పని చేయాలని ఇన్సాఫ్ కమిటీ నాయకులు ఆసీఫ్, హీరావలిలు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని స్థానిక సీపీఐ కార్యాలయంలో హీరావలి అధ్యక్షతన ఆలిండియా తన్ జీమ్-ఏ-ఇన్సాఫ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు కేఎండీ అసీఫ్, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి డి.శేషుకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశం లౌకికదేశమని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పెద్దలు దేశాన్ని హిందూదేశంగా మార్చేందుకు కుట్రపన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా ఎన్నో నల్లచట్టలను తీసుకువస్తుందని విమర్శించారు.ముస్లింలు ఏకమై నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాడటానికి ప్రతిఒక్కరూ ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ చట్టాలను సవరించదానికి పార్లమెంటులో చేస్తున్న ప్రయత్నాలను విపక్షాలు అడ్డుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు.ముస్లింల ను పాలక పార్టీలు ఓటు బ్యాంక్ గా చూస్తున్నారని వారి సమస్యలను పరిష్కరించడంలో చిత్తశు ద్ధి చూపడంలేదని ధ్వజమెత్తారు. సమాజానికి సేవ దృక్పథంతో ముస్లింలు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాయన్నారు.ముస్లింలు అన్ని రంగాలలో వెనుకపడ్డారని వారి అభివృద్ధి కోసం ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిమ్స్ ముందుండి పోరాడలన్నారు.ఈ సమావేశంలో ఇన్సాఫ్ కమిటీ నాయకులు, హనీఫ్,సుబాన్,హుస్సేన్ బాషా,మహబూబ్,రజాక్ మియ్యా,ఖాదర్ బాషా,అక్బర్ బాషా,ఇబ్రహీం,మభాష, బడేసాహెబ్,అలీబాషా,అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో శ్రీరంగనాథునికి శ్రావణ మాసోత్సవ ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- మద్దికెర : మండల పరిధిలో పెరవలిలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రావణ మాసోత్సవాలు ప్రారంభమైనట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి, ప్రధాన అర్చకులు తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా మొదటి శనివారం కావడంతో వివిధ సుదూర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారికి పాలాభిషేకాలు, ఆకు పూజలు, అర్చనలు, ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. భక్తాదులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీళ్లు, అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ వసతులు కల్పించినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

అసాంఘిక కార్యకలాలపై ఉక్కు పాదం

విశాలాంధ్ర - డోన్ : అసాంఘిక కార్య కలాల ఉక్కు పాదం మోపు తానని డోన్ రూరల్ సీఐ సీఎం రాకేష్ అన్నారు. శని వారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్రత్ బాషా ప్యాపిలికి బదిలి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి పెడతానని, నాటుసారా, మట్కా పేకాట లాంటివి నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకొంటామని ఆయన తెలిపారు. ప్రజలు ప్రశాంతమైన జీవితం సాగించాలని ఘర్షణలకు, దొంగతనాలకు తదితర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందికి సూచనలు చేశారు.

బాల్యవివాహల నివారణపై పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - నంద్యాల : జిల్లా మహిళా సమాఖ్య సమావేశం శనివారం జరిగింది. ఐసీడీఎస్ నంద్యాల అర్బన్ ప్రాజెక్ట్ సీడీపవో హాజరై బేటి బచావో, బేటి పడావో, బాల్యవివాహలు చేయడం చట్టరీత్య నేరమనే విషయాల గురించి మాట్లాడారు. చిన్న వయసులో పెళ్లిళ్ల చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని వారికి అవగాహన లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతారన్నారు. బాల్యంలో వివాహాలు చేయకుండా నిరోధించాలని అలా చేసిన యెడల చట్టరీత్య అందరూ శిక్షార్హులు అవుతారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారాన్ని సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలని, ఈ విషయాలన్ని గ్రామైక్య సంఘంలో పొదుపు సభ్యులందరికీ అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఆర్డీఏ పీడీ, జిల్లా గ్రామైక్య సంఘం మహిళలు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై కొనసాగుతున్న దాడులు

విశాలాంధ్ర-కోడుమూరు: కోడుమూరు సెబ్ కార్యాలయ పరిధిలోని ఆయా గ్రామాల శివారులలో నాటుసారా స్థావరాలపై సెబ్ అధికారుల దాడులు నిరంతరం కొనసాగుతున్నాయి. వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలాల్లోని ఆయా గ్రామాల శివారు ప్రాంతాలలో కొండలు, గుట్టలు, దట్టమైన చెట్లపొదలు చాటున నాటు సారా తయారీ కేంద్రాలు బయట పడుతున్నాయి. కోడుమూరు సెబ్ సీఐ రామాంజనేయులు నేతృత్వంలో సిబ్బంది నిర్వహిస్తున్న దాడులలో నిత్యం ఏదో ఒకచోట నిర్వాహకులు ఏర్పాటు చేసుకున్న స్థావరాలను గుర్తించి,నాటుసారా తయారీ కేంద్రాలను సెబ్ అధికారులు ధ్వంసం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో కొన్ని ప్రాంతాల్లో నిలువ ఉంచిన నాటుసారా, మరికొన్ని చోట్ల నాటుసారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం ఊటలను సెబ్ అధికారులు గుర్తించి అక్కడికక్కడే స్థావ రాలను ధ్వంసం చేస్తు న్నారు. అలాగే శనివారం జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు, ఎన్ఫో ర్స్మెంట్ సూపరిం టెండెంట్ ఎస్ రవికుమార్ పర్య వేక్షణలో సెబ్ పోలీ సులు కోడుమూరు సెబ్ కార్యా లయ పరిధిలోని కృష్ణగిరి మండలంలోని బొంతిరాళ్ల గ్రామ పరిసర ప్రాంతాల్లో అదే గ్రామానికి చెందిన చిన్న మాదన్న అనే వ్యక్తి వద్ద నుంచి 20లీటర్ల నాటుసారా నిల్వను గుర్తించి, సీజ్ చేశామని సెబ్ సీఐ రామాంజ నేయులు తెలిపారు. చిన్నమాదన్నపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశామన్నారు. నిందితుడి అరెస్టును డోన్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలిస్తామని సీఐ తెలియజేశారు. ఎస్ఐ అలీబేగ్, సిబ్బంది అన్సర్ బాష, వెంకటేష్ నాయక్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ పేరు పలికే అర్హత వైఎస్ జగన్‌కు లేదు

విశాలాంధ్ర - నందికొట్కూరు : గత వైసీపీ ఐదేళ్ళ పాలనలో దళితులపై దహణకాండ జరిపిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి డా.బీఆర్ అంబెడ్కర్ పేరును పలికే అర్హత లేదని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అనేక మంది దళితులు హత్యలకు, దాడులకు గురయ్యార న్నారు. వైసీపీ పాలనలో దళితులకు రక్షణ లేదని, సంక్షేమం లేదని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు సైతం పక్కదారి పట్టాయన్నారు. నా ఎస్సీలంటూ వారి నెత్తిన జగన్ భస్మాసుర హస్తం పెట్టాడని, ఆయన ప్రభుత్వంలో ఎక్కువ బలైపోయింది ఎస్సీలే అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని చెత్తబుట్టలో పడేసి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఫ్యూడలిస్టు జగన్ రెడ్డి అని విమర్శించారు. రాజధాని నడిబొడ్డున 30 ఎకరాల విస్తీర్ణంలో అమరావతిలో చేపట్టిన స్మృతివనాన్ని అర్థాంతరంగా నిలిపివేసి రాజకీయ ప్రయోజనాల కోసం హడావుడిగా అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశారన్నారు. సమావేశంలో కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, టీడీపీ నాయకులు పలుచాని మహేశ్వర రెడ్డి, లాయర్ జాకీర్, జమీల్ బాష, రసూల్, మాజీ కౌన్సిలర్ మూర్తు జావలి, శాలు, ప్రవీణ్ కుమార్, రంగస్వామి, శేషన్న, స్వాములు, ప్రతాప్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహంలో పనిచేయని శుద్ధ జల యంత్రం

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రభుత్వము సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థు లకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించేందుక మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. మండలంలోని చిన్నవంగలి ఎస్సీ బాలుర వసతి గృహంలో లక్షలాది రూపాయలను వెచ్చించి ఏర్పాటు చేశారు. వాటి నిర్వహణ సక్రమంగా లేక ఏడాది శుద్ధజల యంత్రం మరమ్మత్తులకు నోచుకోక వృధాగా మారింది. దీంతో విద్యార్థు లకు స్వచ్ఛమైన మంచి నీరు లేక అస్వస్థకు గురై అనారోగ్యానికి గురవుతున్నారు. శుద్ధ జల యంత్రాలు పని చేయకపోతే ప్రభుత్వమే మెకానికులను ఏర్పాటుచేసి చూడవలసిన బాధ్యత ఉంది. సంబంధిత అధికారులు, సిబ్బంది ఏమాత్రం పట్టించుకోక పోవడం విశేషం. మినరల్ వాటర్ ప్లాంట్ పనిచేయని విషయాన్ని నంద్యాల రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన పరిశీలించి జిల్లా అధికారులకు నివేదికలు ఇచ్చి త్వరలోనే తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికైన అధికారులు త్వరితగతిన శుద్ధజల యంత్రం మరమ్మత్తులు చేయించి విద్యార్థులకు స్వచ్ఛమైన మంచి నీటిని అందించాలని పలువురు కోరుతున్నారు.

ట్రాఫిక్ క్రమబద్దీకరణకు చర్యలపై జిల్లా ఎస్పీ ఆరా

విశాలాంధ్ర-కర్నూలు క్రైం: జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయం లోని వ్యాస్ ఆడిటోరియంలో ట్రాఫిక్ క్రమబద్దీ కరణకు తీసుకోవలసిన చర్యలపై కర్నూలులోని ఆయా కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలతో కలిసి సమావేశం నిర్వహించి చర్చించి పలు సూచ నలు చేశారు. కళాశాలలు, పాఠశాలల బస్సులలో విద్యార్థులను ఎక్కించెటప్పుడు, దించెటప్పుడు, రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్త లపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈసందర్భగా ఎస్పీ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలతో మాట్లా డుతూ ట్రాఫిక్ క్రమబద్దీకరణ కు పాఠ శాలలు, కళాశాలల యజామాన్యాలు స్కూల్, కళాశాల పని వేళలలో కళాశాలలు, పాఠశాలల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా యాజామన్యాలే వారి సెక్యూరిటి చేత సెల్ఫ్ ట్రాఫిక్ కంట్రోల్ చేయించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బైక్ రైడింగ్, బైక్ సైలెన్సర్లు తీసి ఎక్కువ శబ్దం చేస్తూ వెళ్తున్న వ్యక్తుల, యువకుల విడియోలు తీసి ప్రజలు పోలీసు అధికారులకు, జిల్లా ఎస్పీకి, లేదా కర్నూలు పోలీసు వాట్సప్ నెంబర్ 7777877722కు పంపిం చాలన్నారు. అధిక శబ్దం చేస్తూ ప్రజలను ఇబ్బం దులకు గురి చేసే వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటా రన్నారు. పట్టణంలోని బైక్‌మెకానిక్‌లు అధికశబ్దం చేసే బైక్ సైలెన్సర్లు బిగించవద్దని, బిగించిన యెడల బైక్ మెకానిక్‌లపై చర్యలు తీసుకుంటా మన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఆకతాయిల నుండి ఎదురయ్యే సమస్యల గురించి కళాశాలలు, పాఠశా లల యాజమాన్యాలు జిల్లా ఎస్పీకి విన్నవించారు. ఈ విషయంపై జిల్లా ఎస్పీ సాను కూలంగా స్పందించి, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేసే ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకుంటా మని జిల్లా ఎస్పీ తెలిపారు. కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, కర్నూలు రెండో పట్టణ సిఐ నాగరాజా రావు, కర్నూలు లోని 14 ప్రవేట్ కార్పొరెట్ కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

టీచర్ల సర్దుబాటుకెందుకు తొందర

విశాలాంధ్ర - నంద్యాల : టీచర్ల సర్దుబాటుకెందుకు తొందర ఎందుకని, ముందు పదోన్నతులివ్వండని ఎస్టీయు నాయకులు డిమాండ్ చేశారు. ఎస్టీయూ బేతంచెర్ల ప్రాంతీయ కార్యాలయం నందు ఎస్టీయూ ముఖ్య నాయకుల సమావేశం మండల ఆర్థిక కార్యదర్శి క్రిష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజాం బేగ్, జిల్లా కార్యదర్శి పుల్లయ్య మాట్లా డుతూ గత ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయ కులతో సంప్రదించకుండా ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వ విద్యారంగం అంపశయ్య పైకి నెట్టాయని గ్రహించిన ఉద్యోగులు కసితో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేస్తే, ఈ ప్రభుత్వం కూడా అధికారుల మాయలో పడి ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వ విద్యారంగానికే పెను ప్రమాదమన్నారు. ఇప్పటికే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గి, వేల సంఖ్యలో ఉపాధ్యాయుల పోస్టులు రద్దు కావడమె గాక, దాదాపు 16 వేల మంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు మిగులు ఉన్నట్లు, అదే విధంగా 9 వేల మంది ఎస్ఏ ఉపాధ్యాయులు అవసరం ఉన్నట్లు విద్యాశాఖ గణాంకాలు తెలియజేస్తు న్నాయన్నారు. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు తొందర పడకుండా ఎస్జీటీలకు పదోన్నతులు ఇవ్వవలసిందిగా ఎస్టీటీ సంఘ పక్షాన డిమాండ్ చేశారు. ఎన్నికల జిమ్మిక్కులలో భాగంగా గత ప్రభుత్వం క్రియాశీలక ఉపాధ్యా యులను సుదూర ప్రాంతాలకు బదిలీచెయ్యడం, నగర, పట్టణ ప్రాంతాలలో పోస్టులు బ్లాక్ చేసి అయిన వారికి కట్టబెట్టడంతో పదవీ విరమణకు సమీప వయస్సులో, జిల్లా సరిహద్దు ప్రాంతాలలో పనిచేయడం వర్ణించారాని బాధన్నారు. అలాంటి వారు చంద్రబాబు నాయకత్వంపై అపారమైన విశ్వాసంతో, సంయనంతో మంచి రోజుల కొరకు ఎదురుస్తున్నారన్నారు. ఉద్యోగ సంఘ నాయ కులతో సమన్యాయ సమావేశం ఏర్పాటుకు చొరవ చూపవలసిందిగా అధికారులను కోరారు. సీని యర్ నాయకులు ఆదినారాయణ, సుబ్బారెడ్డి, రఘునాథ్ రెడ్డి, పాపారాయుడు పాల్గొన్నారు.